RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -41 పేజీలు - 05 వెల - 04/- శనివారం 31 జనవరి 2026

# సంజీవని ఓ విప్లవం

## రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం

**పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు**

**గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి**



గుంటూరు**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులుమిగతా 2లో...

# 11 న అసెంబ్లీ .. 14న బడ్జెట్!




- ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 14న బడ్జెట్!
- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు

2లో.



2లో.

# పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు: పవన్ కల్యాణ్

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసింది

వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ

# కొలువుదీరిన సమ్మక్క..

**జనసంద్రంగా మారిన వనం**

**వైభవంగా సమ్మక్క గద్దె చేరే ఘట్టం.. పోటెత్తిన భక్తజనం**

**వివిధ రాష్ట్రాల నుంచి పోటెత్తిన లక్షలాది భక్తులు**

**వనదేవతలకు మొక్కులు చెల్లించిన బ్రిటిష్ అధికారి**

**పటిష్ట ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా సాగుతున్న జాతర**

మేడారం,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర మూడో రోజైన శుక్రవారం పతాకస్థాయికి చేరింది. వనదేవత సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరడంతో మేడారం ప్రాంగణం భక్తులతో జనసంద్రంగా మారింది. లక్షలాది మంది భక్తులు భక్తిపారవశ్యంతో అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో మేడారం కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలు, జంపన్న వాగు భక్తులతో నిండిపోయాయి. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులుమిగతా 2లో...



# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

**80శాతం స్థానికులకే ఉద్యోగాలు**

**జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి**



కాకినాడ,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా మిగతా 2లో...

# ఫామ్‌హౌజ్ విచారణ కుదరదు

**కెసిఆర్‌కు సిట్ షాక్**

**మరోమారు నోటీసులు జారీ**

**ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ**

**నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి**

హైదరాబాద్,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. మిగతా 2లో...



# లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి

**తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు తేల్చాయన్న సజ్జల**

**సీఎం చంద్రబాబు తన ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు కలిపారంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తమ పార్టీ హయాంలో లడ్డూలో జంతు కొవ్వు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదా ల్యాబ్ నివేదికల నేపథ్యంలో ఒక నిర్దిష్ట ప్రకటన చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూమిగతా 2లో...



# 'ఐగాట్ కర్మయోగి' లో ఏపీ రికార్డు

**కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత**

**ప్రభుత్వ ఉద్యోగుల నిబద్ధతను కొనియాడిన సీఎం చంద్రబాబు**

**నైపుణ్యం గల పరిపాలన కోసమే ఈ కార్యక్రమమని వెల్లడి**

**ఈ ఘనతలో ఏపీఎస్‌డీపీఎస్ పాత్రను అభినందించిన సీఎం**




2లో.

# రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

**హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్**

**సర్టిఫికెట్ అందించిన హార్వర్డ్ అధ్యాపకులు**

**శిక్షణలో సాధారణ విద్యార్థిలా గడిపిన రేవంత్**



2లో.

# శాంతి దిశగా అడుగులు


**: జెలెన్‌స్కీకి రష్యా ఆహ్వానం..**

**రంగంలోకి ట్రంప్**

**చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా జెలెన్‌స్కీకి క్రెమ్లిన్ ఆహ్వానం**

**యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ ముమ్మర యత్నాలు**

**ఉక్రెయిన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపాలని పుతిన్‌కు ట్రంప్ విజ్ఞప్తి**



# రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

## హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్

హైదరాబాద్,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**

రాజకీయాలు, పాలనా వ్యవహారాలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో 'లీడర్ షిప్ ఇన్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కాన్ఫ్లిక్ట్ అండ్ కరేజ్' ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న రేవంత్ కు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అధికారంలో ఉండగానే ఈ సర్టిఫికెట్ పొందిన తొలి భారతీయ ముఖ్యమంత్రిగా రేవంత్ చరిత్ర సృష్టించారు. ఈ ప్రోగ్రామ్ లో ప్రపంచ వ్యాప్తంగా 20కి పైగా దేశాల నుంచి 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జనవరి 25న ఈ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ప్రారంభమయింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుదీర్ఘంగా క్లాసులు జరిగాయి. ఈ శిక్షణలో రేవంత్ సాధారణ విద్యార్థిలా గడిపారు. 21వ శతాబ్దంలో ప్రపంచానికి ఎదురయ్యే సవాళ్లు, నాయకత్వ మెళకువలు, సంక్షోభ పరిస్థితులను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై కేస్ స్టడీలు, గ్రూప్ ప్రాజెక్టుల ద్వారా వీరికి శిక్షణ కొనసాగింది. మంచు తుపాను కారణంగా అక్కడి ఉష్ణోగ్రతలు -24 డిగ్రీలకు పడిపోయినప్పటికీ... విరామం తీసుకోకుండా రేవంత్ క్లాసులకు హాజరయ్యారు.

# శాంతి దిశగా అడుగులు

## చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా జెలెన్‌స్కీకి క్రెమ్లిన్ ఆహ్వానం

హైదరాబాద్,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**

దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అంతర్జాతీయ వేదికలపై దౌత్య ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. రష్యా ప్రభుత్వం మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీని శాంతి చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా ఆహ్వానించింది. ఈ మేరకు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ గురువారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

అయితే, జెలెన్‌స్కీ గతంలోనే ఇలాంటి ఆహ్వానాన్ని తిరస్కరించారు. ప్రతిరోజూ క్షిపణి దాడులు చేస్తున్న దేశ రాజధానికి తాను వెళ్లలేనని, చర్చలు జరగాలంటే పుతిన్ 'కీవ్'కు రావాలని డిమాండ్ చేశారు. తాజా ఆహ్వానంపై ఉక్రెయిన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా చేపట్టిన దౌత్యవేత్తల చర్చలు అబుదాబిలో సాగుతున్నాయి. గత వారాంతంలో జరిగిన మొదటి రౌండ్ చర్చలు 'నిర్మాణాత్మకంగా' సాగాయని, ఫిబ్రవరి 1వ తేదీన రెండో రౌండ్ చర్చలు జరగనున్నాయని అధికారులు తెలిపారు. "చాలా మంచి పరిణామాలు జరుగుతున్నాయి" అని ఈ చర్చల పురోగతిపై ట్రంప్ స్వయంగా ట్వీట్ చేయడం విశేషం.ఉక్రెయిన్‌లో ప్రస్తుతం మైనస్ డిగ్రీల చలి తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితుల్లో లక్షలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గిపోవడంతో, మానవతా దృక్పథంతో విద్యుత్ గ్రిడ్లపై దాడులు ఆపాలని ట్రంప్ చేసిన విజ్ఞప్తికి రష్యా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. దీనిపై రష్యా నేరుగా స్పందించనప్పటికీ, వారం రోజుల పాటు 'హ్యూమానిటేరియన్ పాజ్' (మానవతా విరామం) ఇచ్చే అవకాశం ఉందని వైట్ హౌస్ వర్గాలు వెల్లడించాయి.శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా, కొన్ని అంశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. అలాగే, రష్యా ఆక్రమించిన సుమారు 20 శాతం ఉక్రెయిన్ భూభాగాల (ముఖ్యంగా డోనెట్స్క్ రీజియన్) భవిష్యత్తుపై ఏకాభిప్రాయం కుదరడం లేదు. యుద్ధం తర్వాత ఉక్రెయిన్‌కు అమెరికా ఇచ్చే భద్రతా హామీల పట్ల రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జపోరిజియా అణు ప్లాంట్ నియంత్రణ ఎవరి దగ్గర ఉండాలనేది ఇప్పటికీ వివాదాస్పదంగానే ఉంది.

# 'ఐగాట్ కర్మయోగి' లో ఏపీ రికార్డు

## కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత

**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**

ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే 'ఐగాట్ కర్మయోగి' పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన వార్త అని, ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర అభ్యాసంపై చూపుతున్న నిబద్ధతకు ఈ ఘనత నిదర్శనమని ఆయన అన్నారు. నైపుణ్యం, చురుకుదనం, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా పరిపాలనను నిర్మించడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై కోటికి పైగా కోర్సు ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సుల పూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ఉద్యోగులు మొత్తం 4,290 కోర్సులలో ఈ శిక్షణ పూర్తిచేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు.కేంద్ర ప్రభుత్వం సైతం ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ ఘనతను ప్రశంసించింది. ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పౌర సేవలపై సానుకూల ప్రభావం చూపడంలో రాష్ట్రం ముందుందని కొనియాడింది. ఏపీ సాధించిన ఈ విజయం దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంది. ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు ఇది నిలువుటద్దమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 11 న అసెంబ్లీ .. 14న బడ్జెట్!

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీని సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు.ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.

# ఫామ్‌హౌజ్ విచారణ కుదరదు

(మొదటి పేజి తరువాయి)

కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ వ్యాఖ్యలు చేశారు.తిరుపతి లడ్డూలో ఎలాంటి జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు స్పష్టంగా తేల్చి చెప్పాయని సజ్జల అన్నారు. ఈ అంశంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, దీనిని తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి, ఇంత బాధ్యతారహితమైన ప్రకటన చేసినందుకు ఆయనను నిలదీయాలని పేర్కొన్నారు. రెండు జాతీయ ప్రయోగశాలల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా సిట్ ఇచ్చిన రిపోర్ట్‌లో లడ్డూలో జంతు కొవ్వు లేదని తేలిందని, అయినా ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి టీటీడీ చైర్మన్ లేదా బోర్డు సభ్యుల ప్రమేయం ఉన్నట్లు సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని సజ్జల గుర్తుచేశారు. ఇది తమకు క్లీన్‌చిట్ లాంటిదని, ఈ ఆరోపణలు న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని తెలిపారు. వాస్తవాలు అంగీకరించకుండా, చంద్రబాబు, ఆయన ప్రచార యంత్రాంగం ఇప్పటికీ తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి 2019-24 మధ్య కాలంలోనే అవకతవకలు జరిగాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.చంద్రబాబు వ్యాఖ్యల వల్లే ఈ మొత్తం విచారణ మొదలైందని, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున ఆయన దీనిపై కచ్చితంగా వివరణ ఇవ్వాలని సజ్జల అన్నారు. "నెయ్యి సేకరణకు సంబంధించి ఇప్పటికే ఒక పటిష్టమైన వ్యవస్థ ఉంది. మేము దానిని మరింత మెరుగుపరిచాం. నాణ్యతా నియంత్రణ చర్యలను కఠినతరం చేసి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను తిరస్కరించాం. వ్యవస్థలో ఆధునికతను తీసుకొచ్చాం. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం 2019-24 కాలాన్ని, కొన్ని లావాదేవీలను మాత్రమే ఎంచుకుని విమర్శించడం వారి రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఆ కంపెనీలు, కాంట్రాక్టర్లు అంతకు ముందు నుంచే ఉన్నారు. పేర్లు మారినా, సరఫరాదారులు వారే" అని సజ్జల వివరించారు.

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

(మొదటి పేజి తరువాయి)

నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో..



పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# సంజీవని ఓ విప్లవం

(మొదటి పేజి తరువాయి)

ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

**పేదల అభ్యున్నతికే 'పీ4'**

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం.



ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

**దాతృత్వానికి నిలువుటద్దం**

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని-వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన సమ్మక్క..

(మొదటి పేజి తరువాయి)

కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. జాతర ప్రశాంతంగా సాగుతోందని అధికారులు తెలిపారు.

ఈ జాతరకు ప్రముఖుల తాకిడి కూడా కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం మేడారం సందర్శించి, సంప్రదాయ వస్త్రధారణలో తులాభారం మొక్కు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆయనకు జాతర ప్రాశస్త్యాన్ని వివరించారు. వీరితో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు కొండా సురేఖ, భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం అమ్మవార్లను దర్శించుకున్నారు.

జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం గురువారం రాత్రి జరిగింది. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని గిరిజన సంప్రదాయాల నడుమ మేడారంలోని గద్దెపైకి తీసుకొచ్చారు. సమ్మక్క తల్లి ప్రయాణం ప్రారంభమవగానే, జిల్లా ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అర్ధరాత్రి దాటాక సమ్మక్క తల్లి గద్దెపైకి చేరారు. ఇప్పటికే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరగా, సమ్మక్క తల్లి కూడా చేరడంతో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

# పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు: పవన్ కల్యాణ్

**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**

"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు.గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


శనివారం 31 జనవరి 2026

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడమే బిజెపి లక్ష్యం..!

## ..నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:**
శుక్రవారం నాడు ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకులు, జోనల్ ఇంచార్జి దయాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆత్మకూరు పట్టణ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. పార్టీ జెండాలు, నినాదాలతో నాయకులను ఆహ్వానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా బూతు స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు నాయకులు తెలిపారు. ప్రతి బూతులో కమిటీలు చురుగ్గా పనిచేయాలని, కార్యకర్తలు ప్రజలతో నిత్యం కలిసిమెలిసి ఉండాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని, పార్టీ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం శ్రమించాలని అన్నారు.పార్టీ సంస్థాగత బలమే రాబోయే ఎన్నికల్లో విజయానికి కీలకమని పేర్కొంటూ, నాయకులు కార్యకర్తలు సమన్వయంతో క్రమశిక్షణతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త పార్టీ బాధ్యతను గుర్తించి పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, పట్టణ నాయకులు, పదాధికారులు, బూతు స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాణ్యం మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రశంసా పతాలు పంపిణీ.





**ఆంధ్ర ప్రగతి పాణ్యం జనవరి 30:**
పాణ్యం ఏపీ మోడల్ స్కూల్ లో, భారత స్కౌట్స్ మరియు గైడ్స్ సంస్థ యొక్క 15 మంది విద్యార్థులు ఈరోజు ప్రిన్సిపాల్ శ్రీ బి. దినేష్ బాబు చేతుల నుండి సీఎం రాష్ట్ర కవాతు సర్టిఫికెట్లను అందుకున్నారు.

జనవరి 26, 2026న అమరవతి వద్ద ఏపీ మోడల్ స్కూల్ పాణ్యం లోని ఈ విద్యార్థులు గవర్నర్ శ్రీ ముందు ఉన్న సైన్యం, పోలీసు సిబ్బందితో కలిసి 77వ రిపబ్లిక్ డే నాడు ఏపీ స్టేట్ పరేడ్, మార్చిపాస్ట్ లో పాల్గొన్నారు. అబ్దుల్ నజీర్, సీఎం చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మరియు విద్యా మంత్రి నారా లోకేష్,ఈ విద్యార్థులు అమరావతిలో ఆర్.ఎస్.ఐ ద్వారా శిక్షణ పొందారు మరియు పాఠశాల ఎస్కార్ట్ టీచర్ ఎా. ఫర్జానా, గైడ్ కెప్టెన్ కమ్ పిజిటి ఎకనామిక్స్ టీచర్ 15 రోజుల పాటు శిక్షణ పొందారు. ఈ విద్యార్థుల బృందం పాఠశాలలో స్కౌట్ మాస్టర్ కె.కిరణ్ కుమార్ పిడిచే మార్గనిర్దేశం చేయబడుతుంది.పాఠశాల ప్రిన్సిపాల్, ఎంఈఓలు, సిబ్బంది & ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు మరియు భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.పాణ్యం ఏపీ మోడల్ స్కూల్ లో, భారత స్కౌట్స్ మరియు గైడ్స్ సంస్థ యొక్క 15 మంది విద్యార్థులు ఈరోజు ప్రిన్సిపాల్ శ్రీ బి. దినేష్ బాబు గారు చేతుల నుండి సీఎం రాష్ట్ర కవాతు సర్టిఫికెట్లను అందుకున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.

### ఉద్యోగుల నుంచి 94 దరఖాస్తులు స్వీకరణ.

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 30:**
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల నుంచి మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, అలాగే అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారని, వాటన్నింటినీ సమగ్రంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించి పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాస్థాయిలో పరిష్కరించవలసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత శాఖలకు నివేదిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ, వైద్య–ఆరోగ్య, విద్యా శాఖల నుంచి అత్యధికంగా సమస్యలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 94 అర్జీలు స్వీకరించినట్లు వివరించారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు.

ప్యాపిలి మండలం, సీతమ్మతాండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పి. వెంకటేశ్వర్లు తనకు పొజిషన్ ఐడి క్రియేట్ చేయకపోవడం వల్ల ఇప్పటివరకు వేతనం అందలేదని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్, తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఖజానా అధికారి మరియు ఐటిడిఎ పిఓలను ఆదేశించారు.

నంద్యాల వైద్య కళాశాలలో జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపికై పది నెలలుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదని, తమ పేర్లను అప్కాస్‌లో నమోదు చేసి వేతనాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

ప్యాపిలి మండలం, పోతుదొడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కె. చక్రేనాయక్ గతంలో అనంతపురం జిల్లాలో జరిగిన ప్రభోద ఆశ్రమ ఘర్షణ కేసులో అరెస్టై సస్పెన్షన్‌కు గురయ్యానని, ఆ కాలాన్ని అర్ధవేతన సెలవుగా పరిగణించి నిలుపుదల చేసిన ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

### నంద్యాల మండలం కానాల గ్రామంలో

# వెలగని వీధిలైట్లు

### -ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని గ్రామ సర్పంచ్..సెక్రటరీ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 30:** నంద్యాల మండలం కానాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత 20 రోజుల నుండి వీధి లైట్ వెలగడం లేదని గ్రామ సర్పంచి కి అలాగే గ్రామ సెక్రెటరీ కి ఎన్నిసార్లు విన్నవించుకున్న వాళ్లు పట్టించుకోవడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇ. చెన్నయ్య అన్నారు.దాదాపుగా 20 రోజులు అవుతా ఉంది తమరి చెప్పబట్టి తమరు ఎందుకు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తే మాకు ఎలక్ట్రిషన్ పలకడం లేదు మేము ఏమి చేయాలి మీ ఇష్టం వచ్చినేది చేసుకోండని గ్రామ సెక్రెటరీ అంటున్నారు కాబట్టి పై అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో వీధిలైట్స్ వేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కోరుతున్నాము అలాగే ఎస్సీ కాలనీకి చెత్త సేకరించేవారు దాదాపుగా వారం రోజులు అవుతుంది రావడం లేదు అలాగే ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక సిమెంట్ రోడ్లపై నీళ్లు చేరి మురికి కుంటలను తలపిస్తున్నాయి.నిల్వ ఉన్న నీటిపై దోమలు చేరి అవి ప్రజలను కుట్టడంతో టైఫాయిడ్ మలేరియా చికెన్ గున్యా వంటి తదితర ప్రాణాంతకమైన రోగాలు వచ్చి ప్రజలు అంటు రోగాల బారిన పడుతున్నారు.గ్రామంలో దోమలు అధికంగా ఉన్నాయి కావున బ్లీచింగ్ పౌడర్ ఫాకింగ్ చేసి ప్రజలను అంటురోగాల భారీ నుండి కాపాడాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యక్షంగా స్పందించిన గౌరు చరిత రెడ్డి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్ ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వారు స్వయంగా అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నంద్యాల జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం, పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహాశివరాత్రి ఉత్సవాలకు విరాళం ఇచ్చిన తాటికొండ బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:** నంద్యాల జిల్లా బండిత్మకూరు మండలం నవనందులలో ఒక నంది అయిన కడమల కాలువ గ్రామంలో వెలసిన శివ నందీశ్వర స్వామి దేవాలయమునకు మహాశివరాత్రి పండగ మహోత్సవ కార్యక్రమానికి నంద్యాల పట్టణంలోని 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ నాయకుడు తాటికొండ బుగ్గ రాముడు 5000 రూపాయల విరాళం నగదును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ.. మహాశివరాత్రి ఉత్సవాల అభివృద్ధి కొరకు తన వంతు సహాయంగా విరాళం ఇచ్చాను అన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు తాటికొండ బుగ్గ రాముడు కు అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ నందమూరి నగర్ టిడిపి నాయకులు మరియు దేవాలయ కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకురాలికి డాక్టరేట్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:** నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్న శైలజా రాణి యోగివేమన విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఆర్నమెంటల్ ప్లాంట్స్ నల్లమలై అనే అంశంపై ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేసి డాక్టరేట్ పొందినట్టు కళాశాల ప్రిన్సిపాల్ శశికళ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శశికళ మాట్లాడుతూ , శైలజ రాణి నల్లమల ఫారెస్టులో అరుదుగా లభించే దాదాపు 420 ఆర్నమెంట్ జాతి మొక్కలను సేకరించి వాటిపై అతి తక్కువ సమయంలో పరిశోధన చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన వృక్షశాస్త్ర అధ్యాపకురాలు శైలజ రాణి నీ కళాశాల మున్సిపల్ అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కన్వీనర్ వెంకటేశ్వర్లు పార్వతి అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ గోల్‌మాల్‌పై వినతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:**



నంద్యాల పట్టణ మున్సిపాలిటీలో మున్సిపల్ ఉపాధ్యాయులకు చెందిన సుమారు రూ. 1.50 కోట్లు పీఎఫ్ నిధుల గోల్‌మాల్పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కార సమావేశంలో ఉపాధ్యాయులు తమ సమస్యను వివరించారు. 19912000, 2004 డీఎస్సీ ద్వారా నియమితులైన 71 మంది ఉపాధ్యాయుల పీఎఫ్ నిధులు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయకుండా రెండు సంవత్సరాలుగా నిలిపివేశారని తెలిపారు. జీఓ నెం. 84 ప్రకారం సేవలు ప్రభుత్వానికి బదిలీ అయినప్పటికీ పీఎఫ్ అమౌంట్, డీఏ బకాయిల వివరాలు, పీఎఫ్ స్లిప్పులు ఇవ్వలేదని వాపోయారు. రాష్ట్రంలో నంద్యాల మున్సిపాలిటీలోనే ఈ సమస్య ఉందని పేర్కొన్నారు. సమస్యను పూర్తిగా విన్న జిల్లా కలెక్టర్ గనియా రాజకుమారి ఐఏఎస్ 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి వైపరీత్యాల వల్ల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.**

**ఆంధ్ర ప్రగతి. నంద్యాల, జనవరి 30:**
ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక - నివారణ ముందస్తు జాగ్రత్త చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో విపత్తు వైపరీత్యాలు సంభవించినప్పుడు కలిగే నష్టాలను నివారించడానికి జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక ఏర్పాటుకు సంబంధిత శాఖలు నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు తదితర విపత్తుల నుండి సంరక్షించుకునేందుకు తీసుకోవాల్సిన అంశాలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేయాలన్నారు.




జిల్లాలోఆటోమేటెడ్ వాతావరణ కేంద్రాలపై ఎప్పటికపుడు తనిఖీ చేసి అవి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఓ ను ఆదేశించారు. హార్టికల్చర్ కు సంబంధించి బండ్ ప్లాంటేషన్ పై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి ఎంఐ ట్యాంకుల్లో ఫిషింగ్ చేస్తున్నారని సదరు ఎంఐ ట్యాంకులను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పశువులకు నిర్మిస్తున్న నీటి తొట్లను నాణ్యతతో నిర్మించాలని అందులో నిత్యం పశువులకు నీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

విపత్తుల వల్ల విద్యుత్ కు సంబంధించి హెవీ వోల్టేజ్



వచ్చినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు. ఆర్వబ్ల్యూఎస్ కు సంబంధించి నీటి సమస్య తలెత్తకుండా సరైనా సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

మండల స్థాయిలో త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్డీఓలు చర్యలు చర్యలు తీసుకుని ట్యాంకులు ఎప్పటికపుడు పూర్తి స్థాయిలో నింపుతూ క్లీన్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాల గురించి జాయింట్ కలెక్టర్ కులం కూషంగా వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపర్చాలి.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 30:**
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవల పట్ల ప్రజల అభిప్రాయాన్ని మరింత మెరుగుపర్చేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం అనంతరం, పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ప్రజాభిప్రాయాన్ని ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ వంటి వివిధ మాధ్యమాల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 38 శాఖల ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజాభిప్రాయం సేకరణ జరుగుతుండగా, అందిన అభిప్రాయాల ఆధారంగా సంబంధిత అధికారులకు ర్యాంకింగ్ కూడా ఇస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా ఓపిటిఎస్ ద్వారా అధికారుల పనితీరును నిరంతరం ట్రాకింగ్ చేయడం



జరుగుతుందని, ఇందులో హాజరు శాతం, ఈ-ఆఫీస్ ఫైల్ నిర్వహణ, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, ఐజిఓటి కోర్సుల పూర్తి తదితర అంశాల ఆధారంగా జిల్లా అధికారుల పురోగతిని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అధికారి తమ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, సేవల ప్రస్తుత స్థితిని సమీక్షించి, వాటి పనితీరు శాతాన్ని పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అన్న క్యాంటీన్లు, సంక్షేమ వసతి గృహాలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా అందిస్తున్న కొన్ని సేవల్లో తక్కువ శాతం నమోదు కావడం గమనించామని, దీనిపై తక్షణమే దృష్టి సారించి మెరుగుదల చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌కు సంబంధించి రియల్ టైమ్ గవర్నర్స్ వెబ్‌సైట్‌ను జిల్లా




కలెక్టర్ ఓపెన్ చేసి, జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల పనితీరు శాతాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈపిటిఎస్ (ఎలక్ట్రానిక్ పనితీరు మరియు ట్రాకింగ్ సిస్టం)కు సంబంధించిన అంశాల్లో మరింత పురోగతి సాధించాలని, సంబంధిత డాక్యుమెంట్లను కూడా నిర్దేశిత గడువులోగా అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆంధ్రఅక్షర కార్యక్రమం ద్వారా మహిళలను విద్యావంతులను చేసే దిశగా మరింత వేగం పెంచాలని సూచించారు. వాట్సాప్ గవర్నర్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు ఆ సేవలను సమర్ధవంతంగా సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధికి తృప్తి క్యాంటీన్ ఏర్పాటు.

**తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలి.**

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**

**డ్వాక్రా మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 30:**
డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్వాక్రా మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మెప్మా ద్వారా తృప్తి క్యాంటీన్ ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను హైవే రోడ్డుకు సమీపంలోని అనుకూల ప్రాంతంలో ఏర్పాటు చేశామని, ఇది 24 గంటల పాటు పనిచేస్తుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో బస్సుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో క్యాంటీన్‌కు మంచి ఆదరణ



లభిస్తుందన్నారు. రోజుకు రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు ఆదాయం వచ్చేలా రుచికరమైన టిఫిన్లు, భోజనాలను తయారు చేసి విక్రయించాలని డ్వాక్రా మహిళలకు మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గత వారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే అరకు కాఫీ షాప్‌ను కూడా ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, రాబోయే రోజుల్లో తృప్తి క్యాంటీన్ దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన మేరకు రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘ సభ్యుల జీవన ప్రమాణాలు పెంచి వారిని లక్షాధికారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగానే కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తృప్తి క్యాంటీన్‌ను ప్రారంభించామని చెప్పారు. నంద్యాల పట్టణంలోని రూరల్ మరియు అర్బన్ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు లైవ్లీహుడ్ కార్యకలాపాలను ప్రోత్సహించడంలో భాగంగా గత వారం అరకు కాఫీ షాప్‌ను ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. తృప్తి క్యాంటీన్‌ను ఎస్‌హెచ్‌జి మహిళలు సమర్ధవంతంగా నిర్వహించి మంచి లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి జిల్లాలో పూర్తి స్థాయి సహకారం అందిస్తున్నామని, ఇందులో హార్టికల్చర్ శాఖ ద్వారా 35 శాతం సబ్సిడీతో పాటు మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మిల్లెట్స్ ప్రాసెసింగ్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

# శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీగోడ కూల్చివేత సనాతన ధర్మం..! హిందూ సమాజానికి కలంకం...వైసీపీ

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:**
జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవస్థానం శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీ గోడను కూటమి ప్రభుత్వం శ్రీశైలం ఎమ్మెల్యే సమక్షంలో ఆయన ప్రోద్బలంతో దుర్మార్గంగా ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా శ్రీశైల దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో కూల్చి వేయడం సనాతన ధర్మం, హింధూ సమాజానికి తీవ్ర కలంకం అని ఈ చర్యను వైఎస్సార్సీపీ తరుపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఖండిస్తున్నామని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీశైలం నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కరివేన సత్రం ప్రాహరీ గోడ కూల్చివేతపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ... కరివేన సత్రం ప్రాహరీ గోడ కూల్చివేత హింధూ సమాజం తలదించుకోవలసిన చర్యలని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శ్రీశైలంలో 130 సంవత్సరాల చరిత్ర కలిగిన కరివేన బ్రాహ్మ బ్రాహ్మణ ణ అన్నసత్రం ప్రాహరీ గోడను శ్రీశైలం ఎమ్మెల్యే ప్రోద్బలంతో అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సంబంధిత సత్రం నిర్వాహకులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం దుర్మార్గమైన చర్యలన్నారు. ఈ ప్రాహరీ గోడను శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి సాక్షిగా తిరిగి నిర్మించాలని




డిమాండ్ చేశారు. రానున్న మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్న సాకుతో కరివేన బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం ప్రాహరీ గోడను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేతను హింధూ సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదన్నారు. సనాతన ధర్మం కాపాడాలని చెబుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్ బ్రాహ్మణలచే నిర్వహిస్తున్న అన్నదాన సత్రం ప్రాహరీ గోడ కూల్చడం హింధువుల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. భగవంతుని జోలికి వస్తే ఎవ్వరికైనా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. దేవాలయాలను, అన్నదాన సత్రాలను ప్రధాన అంశంగా తీసుకొని రాజకీయం చేయడం తగదన్నారు. తిరుపతి లడ్డు తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులను కలిపారని, కల్తీ జరిగిందని రాద్ధాంతం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నేడు ధర్యాప్తు బృందం అయిన సిట్ ఇచ్చిన నివేదికలో లడ్డుకు వాడిన నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వులను కల్తీ చేయలేదని నిగ్గుతేల్చారని దీనికి ఆయన ఏమి సమాధానం చెబుతాడో ప్రజలకు తెలియాలన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు రాజకీయం చేయడం పవన్ కళ్యాణ్ కు తగదన్నారు. శ్రీశైలంలో కరివేన బ్రాహ్మణ సత్రం ప్రాహరీ గోడ కూల్చివేత తప్పిదాన్ని సరిదిద్దుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ... దేవాదాయశాఖ అధికారులు కరిపేన సత్రం నిర్వాహకులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం సరికాదని అన్నారు. బ్రహ్మణులు దైవానికి భక్తునికి మధ్య సారధులని వారిచేత నడుపబడుతున్న సత్రం ప్రాహరీగోడ కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం హింధూ దేవాలయాల పరిరక్షణపై నిబద్ధత లేదని అన్నారు. తిరుపతి లడ్డు తయారీలో కల్తీపై నిజానిజాలు బయటపడ్డాయని, కూటమి ప్రభుత్వం ఈ విషయంపై రాజకీయం చేశారని అన్నారు. ఆవునెయ్యిలో కల్తీ చేయడం జరగదని, ఇటువంటి వాటిపై అసత్యపు ఆరోపణలు చేయడం కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. హింధూ దేవాలయాల అభివృద్ధిపై వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, శిల్పా భువనేశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంట్ స్టేట్ సెక్రటరీ సద్దలసూర్యనారాయణరెడ్డి, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన టీడీపీ యువ నాయకులు ఎన్ ఎండి ఫయాజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 30:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టీడీపీ యువ నాయకులు ఫయాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో అఖండ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ గారని, ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలు, విలువలు ప్రతి భారతీయుడు తన జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని ఎన్ ఎండి ఫయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?

**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం




లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థే 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమీ 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది.

విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధ పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

## శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

### లేకుంటే భూస్థాపితం కాక తప్పదు

### వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక



అమరావతి**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడడమే గాకుండా దానిని బుకాయించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన వైసిపి నేతలను హెచ్చరించారు. ఇప్పపికే భక్తులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాలు 151 నుంచి 11కు పడిపోయిన వైసీపీకి ఇదొక ఉదాహరణ అని ఆ పార్టీ నేతలకు ఆయన గుర్తుచేశారు. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదంటూ హితవు పలికారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..చేసిన మహా పాపాన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా చూస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టా÷-గ్గ్÷ట్ చేయటానికి కారణాలేమిటంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో వైఎస్ఆర్ సైతం ఏడుకొండలను ఐదు కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని గుర్తు చేశారు. తిరుమల కల్తీ లడ్డూపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) ఇచ్చినట్టుగా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. తిరుమల శ్రీవారిపై వైఎస్ జగన్ అండ్ కో ఎందుకింత కక్షగట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై దర్యాప్తు చేసిన సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే.. వైసీపీ నేతలకు గుండెపోటులు వస్తాయని సుభాశ్ జోస్యం చెప్పారు. వైఎస్ జగన్‌కు డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో పాటు గుడికి వెళ్లకుండానే సెట్టింగులు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారంటూ వాసంశెట్టి మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మనుషులు.. తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా? అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారాయన. దేశభక్తి లేదని ఎలాగూ తెలిసిందేనని.. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో చెప్పాలంటూ మాజీ సీఎంను మంత్రి ప్రశ్నించారు.

## మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

### రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని -మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు

న్యూఢిల్లీ,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.
ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి,





ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్యం÷-ర సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్దాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.

## బంగారం ధరల్లో ఒడిదుడుకులు

### ఒక్కరోజులోనే 5లక్షల కోట్లకు క్రాష్ -సాయంత్రానికి తిరిగి పుంజుకున్న మార్కెట్

న్యూఢిల్లీ,**జనవరి 30ఆంధ్ర ప్రగతి.**
ప్రస్తుతం ఎక్కడ చూసినా బంగారం, వెండి ధరలపై చర్చ సాగుతోంది. అనూహ్యంగా అడ్డూఅదుపుల లేకుండా పెరుగుతున్న ధరలు ఎందాక పోతాయా అన్న ఆందోళన కనిపిస్తోంది. సామాన్యుల నుంచి బడా ఇన్వెస్టర్లు, వ్యవస్థాగత మదుపర్ల వరకూ అన్ని వర్గాల వారినీ పసిడి ధరల పరుగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ రోజు ధర ఎంత పెరుగుతుందో? ఎంత తగ్గుతుందో? అసలు పసిడిపై పెట్టుబడికి ఇది సరైన సమయమో కాదో తెలియక సామాన్యుల తలకిందులవుతున్నారు. అయితే, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గురువారం బంగారం మార్కెట్ విలువ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైంది. అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనై,గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం
ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే పసిడి మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ని స్టాక్ మార్కెట్ వ్యవహారాల కామెంటరీ వేదిక 'ది కొబేసీ లెటర్' నెట్టింట పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ది కొబేసీ లెటర్' చేసిన ట్వీట్ ప్రకారం, గురువారం ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య బంగారం మార్కెట్ విలువ



ఒక్కసారిగా 3.2 ట్రిలియన్ డాలర్ల మేర పడిపోయింది. ఆ తరువాత క్రమంగా కోలుకుని మార్కెట్స్ క్లోజ్ అయ్యే సమయానికి కనిష్ఠ స్థితి నుంచి 2.3 ట్రిలియన్ డాలర్ల మేర ఎగబాకింది. అంటే.. ఒక్క సెషన్‌లోనే బంగారం మార్కెట్ క్యాపిటలైజేషన్ హెచ్చుతగ్గుల విలువ 5.5 ట్రిలియన్ డాలర్లను చేరింది. బంగారానికి ఉన్న వాస్తవ డిమాండ్‌కు మించి ధరల్లో ప్రస్తుతం హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక అనిశ్చితులు, డాలర్ బలహీనత, అమెరికా వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి వాటితో పాటు ఇతర కీలక అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవస్థాగత మదుపర్లు కమోడిటీ మార్కెట్స్‌పై దృష్టిపెట్టడం, ఆల్గోరిథమ్-ఆధారిత ట్రేడింగ్ పెరగడం, బంగారం హెచ్చుతగ్గుల ఆధారంగా డెరివేటివ్ మార్కెట్స్‌లో కూడా ట్రేడింగ్ అధికమవడంతో పసిడి ధరలు అంచనాలకు మించి హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి.పసిడితో పాటు వెండి, ఎ÷-లాటినమ్, పెలాడియం వంటి విలువైన లోహాలన్నీ ఇదే స్థాయిలో ఒడిదుడుకులకు లోనుకావడం కమోడిటీ మార్కెట్స్‌లో ఒత్తిడికి సూచిక అని విశ్లేషకులు కామెంట్
చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బంగారం ధరలకు ఈ ఏడాది బ్రేకులు ఉండకపోవచ్చని ప్రముఖ కన్‌స్టలెన్సీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్స్‌లో ఔన్స్ మేలిమి బంగారం ధర 6 వేల డాలర్ల మార్కు దాటొచ్చనేది మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల అంచనా. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది. దీనికితోడు కంప్యూటర్ ఆధారిత ఆటోమెటిక్ అల్గారిథమ్ ట్రేడింగ్ కూడా ధరల కదలికలను తీవ్రంగా ప్రభావితం చేసిందని మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు. నేటి రోజుల్లో బంగారం ట్రేడింగ్ అనేది భౌతిక బంగారం డిమాండ్ మీద మాత్రమే ఆధారపడట్లేదని, ఈటీఎఫ్‌లే మార్కెట్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు.

## విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

### 27మందికి మంత్రి గొట్టిపాటి నియామక పత్రాలు




అమరావతి**జనవరి 30ఆంధ్ర ప్రగతి.:**
విద్యుత్ శాఖలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద 27 మంది అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు మంజూరు చేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సహా విద్యుత్ శాఖలోని పలు సంస్థల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఈ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. ట్రాన్స్‌కో, జెన్‌కోలో ఎప్పటికప్పుడు కారుణ్య నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత మేరకు ఇంజినీరింగ్ ఉద్యోగాలు ఒక్కరికీ ఇవ్వలేదని విమర్శించారు. ఉన్నత విద్యార్హత ఉన్నవారికి కూడా ఆఫీసు సబార్డినేట్, జూనియర్
అసిస్టెంట్ పోస్టులు మాత్రమే ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అభ్యర్థి అర్హతకు తగిన ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. అర్హులైనవారికి జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లోని పిల్లలకు 600 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చామని.. కారుణ్య నియామకాల్లో జాప్యం లేకుండా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తూ ఉద్యోగులు ఎవరైనా చనిపోతే కారుణ్య నియామకాలు చేపడుతున్నామని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు అభ్యర్థుల అర్హతకు తగిన ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఏడాది లోపు దరఖాస్తు చేసుకోలేకపోయినవారికి కూడా సడలింపులు ఇచ్చి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఉద్యోగుల భద్రత, యోగక్షేమాలు కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రమాదాలబారిన పడిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులంతా తమ స్కిల్ పెంచుకుంటూ వృత్తిపరమైన అభివృద్ధి సాధించాలని సీఎస్ విజయానంద్ ఆకాంక్షించారు.